సాక్షి
చెన్నై | శనివారం |
ఆగస్టు | 10 | 2019

# ఔషధాల అన్వేషణలో ఆధునిక పద్ధతులు



ప్రసంగిస్తున్న భూషణ్ పట్వర్థన్

టీ.నగర్: నూతన ఔషధాల అన్వేషణలో ఆధునిక పద్ధతులను అనుసరించాల్సిన అవసరం ఉందని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ భూషన్ పట్వర్థన్ పేర్కొన్నారు. చెన్నై పోరూరులోగల శ్రీరామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చిలో డాక్టర్ ఎస్పీ త్యాగరాజన్ స్మారకోపన్యాస కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా భూషణ్ పట్వర్థన్ మాట్లాడుతూ ఒక లక్ష్యం- ఒక మందు అనే స్థితి నుంచి పలు లక్ష్యాలతో- పలు మందులను రూపొందించడం ప్రస్తుతం అత్యవసరమని అన్నారు. నేటి మానవ జీవక్రియలు మందుల ద్వారా సైడ్ ఎఫెక్ట్స్‌కు లోనవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ పీవీ.విజయరాఘవన్ మాట్లాడుతూ తమ వర్సిటీలో బయోమెడికల్ సైన్సెస్ చదివే విద్యార్థులు ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా ప్రాథమిక పరిశోధనలకు వీలు కలుగుతున్నట్లు తెలిపారు. ఇందులో డాక్టర్ ఎస్పీ త్యాగరాజన్, డాక్టర్ సాలమన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.